# శ్రీ గురుచరణకమలేభ్యో నమః

## శ్రావణమాస సాధనలు - 2026

సాధకుడు లేదా సాధకులు, తూర్పు దిశ వైపు కూర్చుని ఎదురుగా గురుదేవుల చిత్రాన్ని ఉంచి పంచోపచార పూజ చేసి సాధన ప్రారంభించాలి.

### 1) గృహ మరియు మనశ్శాంతి కొరకు :

**విధానం:** శ్రావణమాసంలో ప్రతిరోజూ శివలింగం (ఏదైనా) పై 11, 21 లేదా 108 (ఎన్ని వీలైతే అన్ని) బిల్వపత్రాలు సమర్పించి, ప్రతిరోజూ రుద్రాక్ష మాలతో 5 మాలల మంత్రజపం చేయడం వల్ల ఇంట్లో శాంతి నెలకొంటుంది.

**మంత్రం:** || ఓం నమః శివాయ ||

**సామగ్రి:** శివలింగం (ఏదైనా), రుద్రాక్ష మాల

**జప సంఖ్య:** 5 మాలలు

### 2) శివానుగ్రహం కొరకు :

**విధానం:** పైన తెలిపిన సాధనతో పాటు ప్రతి సోమవారం పారద (రస) శివలింగానికి పంచోపచార పూజ (పాలు, బిల్వపత్రాలు మొదలైన వాటితో) చేసి, రుద్రాక్షమాలతో 11 మాలల జపం చేయడం వల్ల శివానుగ్రహం లభిస్తుంది. అలాగే న్యాయబద్ధమైన ఏ ప్రత్యేక కోరిక ఉన్నా అది పూర్తవుతుంది.

**మంత్రం:** || ఓం శం శంభవాయ పరమ శివాయ శం ఓం నమః ||

**సామగ్రి:** పారద శివలింగం, రుద్రాక్ష మాల

**జప సంఖ్య:** 11 మాలలు

## 3) అవివాహిత కన్యల వివాహం మరియు గృహస్థ సుఖం కొరకు :

**విధానం:** శ్రావణ మాసంలో ప్రతి మంగళవారం మరియు శుక్రవారం శివపూజ చేసి, రుద్రాక్షమాలతో లేదా స్ఫటికమాలతో క్రింది మంత్రాలను జపించాలి.

**మంత్రం:** || హ్రీం ఓం నమః శివాయ హ్రీం || - 5 మాలలు

**మంత్రం:** || ఓం సౌభాగ్య గౌరి మహాదేవాయై నమః || - 3 మాలలు

**సామగ్రి:** రుద్రాక్ష మాల లేదా స్ఫటిక మాల

**జప సంఖ్య:** 5 మాలలు, 3 మాలలు

## 4) సాధనలో విజయం కొరకు :

**విధానం:** పారద లేదా స్ఫటిక శివలింగానికి, లేదా నర్మదా బాణలింగానికి సంపూర్ణ పూజ (పాలు, బిల్వపత్రాలు, అబీర్, గులాల్ మొదలైన వాటితో) చేసి, ప్రతి సోమవారం మరియు గురువారం క్రింది మంత్రాన్ని రుద్రాక్షమాలతో 7 మాలలు జపించడం వల్ల విశేషమైన విజయం లభిస్తుంది.

**మంత్రం:** || ఓం హ్రీం ఐం హర గౌర్యై రుద్రాయ అనంగ రూపాయ సిద్ధి ప్రదాయ సిద్ధేశ్వరాయ నమః ||

**సామగ్రి:** పారద లేదా స్ఫటిక శివలింగం లేదా నర్మదా బాణలింగం, రుద్రాక్ష మాల

**జప సంఖ్య:** 7 మాలలు

**********